

# పేదింటి ఆత్మగౌరవం ఇళ్ళు

- సమస్యలను పరిష్కరించాలి : మంత్రి జూపల్లి కృష్ణారావు

**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** కోడేరు మండలంలో ఎంపీడీవో కార్యాలయంలో మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులతో కలిసి సమావేశం నిర్వహించరు. ప్రజలకు ఇబ్బందులు పెట్టకుండా అధికారులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి పనిచేయాలని సూచించారు. కోడేరు మండలం నుంచి వచ్చినటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, సమస్యలపై మాట్లాడడానికి వచ్చిన ప్రజలు మంత్రి మా యొక్క కోడేరు మండలానికి కొన్ని సమస్యలు ఉన్నాయి అని వివరించరు. వివరించిన సమస్యల్లో ప్రధానంగా చాలామంది ఇల్లు లేని

మిగతా.. 2లో




www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

ఆదివారం । 12 । ఏప్రిల్ । 2026






# అమీన్‌పూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్

- 861 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం
- రూ.15 వేల కోట్లకు పైగా విలువైన భూమికి రక్షణ
- కబ్జాలకు ఆస్కారం లేకుండా చుట్టూ ఫెన్సింగ్
- ముఖీం గెస్టు హౌస్తో పాటు ఫామ్ హౌస్ కూల్చివేత

**పటాన్ చెరు, అక్షిత ప్రతినిధి:** నగర చరిత్రలో నిలిచిపోయే భారీ ఆపరేషన్‌ను రాష్ట్రప్రభుత్వ యంత్రాంగం శనివారం నిర్వహించింది. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం ఐలా పూర్‌లో గతంలో ఎన్నడూ లేని విదంగా 861ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రాతో కలిసి రెవెన్యూ, మున్సిపల్ శాఖలు కాపాడాయి. ఈ భూమి విలువ మార్కట్లో రూ.15 వేల కోట్లకు పైగా ఉంటుందని అంచనా. భారీ పోలీసు బందోబస్తు మధ్య హైడ్రా, రెవెన్యూ, మున్సిపల్ శాఖలతో పాటు ఇతర విభాగాలు ఈ ఆపరేషన్‌ను నిర్వహించాయి. ఇప్పటికే ఇల్లు కట్టుకుని ఉన్న వారిని మినహాయించి మిగిలి ఉన్న ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. ఇల్లు కట్టుకున్న పేదలు, సామాన్యులు ఆందోళన చెందాల్సిన పని లేదని ఎప్పటికప్పుడు మైకులో అధికారులు ఎప్పటికప్పుడు మైకు ద్వారా ప్రకటించాయి. యథాతథ స్థితిని కొనసాగించాలనే కోర్టు

మిగతా.. 2లో





## నిలిచిన కొనుగోళ్లు
# మండిపడ్డ హరీష్ రావు

- సిద్దిపేట మార్కెట్ యార్డ్‌లో రైతుల సమస్యలపై హరీష్ రావు ఆగ్రహం
- పంట కొనుగోళ్లలో ప్రభుత్వ నిర్లక్ష్యం
- రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు
- రైతు బంధు, మద్దతు ధరలపై స్పష్టత కోరిన హరీష్ రావు

**సిద్ధిపేట, అక్షిత బ్యూరో:** సిద్ధిపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ను మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు సందర్శించి

మిగతా.. 2లో

# ఈగల్ టీంతో డ్రగ్స్ కట్టడి

- డి-అడిక్షన్ సెంటర్ సందర్శన
- ఎస్పీ, ఎమ్మెల్యే

**జగిత్యాల, అక్షిత బ్యూరో:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలో మత్తు పదార్థాల వినియోగాన్ని నిర్మూలించేందుకు, వ్యసనానికి గురైన వ్యక్తులను తిరిగి సాధారణ జీవన విధానంలోకి తీసుకురావడానికి ఆరోగ్య మరియు పోలీస్ శాఖలు సంయుక్తంగా చేపడుతున్న కార్యక్రమాలలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా ఎస్పీ



అశోక్ కుమార్, ఈరోజు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న డి-అడిక్షన్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మత్తు పదార్థాల సమస్య ఒక పెద్ద సవాలుగా మారిందని, దీన్ని

మిగతా.. 2లో



- పూలే స్ఫూర్తితో ముందుకు సాగుదాం
- కరీంనగర్ కలెక్టర్ చిత్రా మిశ్రా

## చదువును నమ్ముకుని
# ఉన్నతంగా ఎదగాలి

**కరీంనగర్, అక్షిత బ్యూరో:** సమాజ సంఘసంస్కర్త, జ్ఞానమే వికాసమని చెప్పి బాలికల విద్య కోసం కృషి చేసిన మహాత్మా జ్యోతిబా పూలే స్ఫూర్తితో మనందరం ముందుకు సాగుదామని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలో శాతవాహన యూనివర్సిటీ వద్ద జ్యోతిబాపూలే విగ్రహానికి కలెక్టర్.. డీసీసీ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే

మిగతా.. 2లో

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY

ఆదివారం । 12 । ఏప్రిల్ । 2026

# అమీన్‌పూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్

**మొదటి పేజీ తరువాయి..**

ఉత్తర్వులను ఏమాత్రం లెక్క చెయకుండా ప్లాట్లుగా అమ్మేస్తున్న వారికి ప్రభుత్వ యంత్రాంగంతో కలిసి హైడ్రా చెక్ పెట్టింది. చట్టాలంటే భయం లేకుండా, అధికారులను లెక్క చేయకుండా ఇష్టారాజ్యంగా కబ్జాలు చేసి అక్కడ లావాదేవీలు నిర్వహిస్తున్న వారికి ఫుల్ స్టాప్ పెట్టింది. భారీ పోలీసు బందోబస్తు మధ్య 861 ఎకరాలకు ఫెన్సింగ్ వేసింది. రెవెన్యూ, మున్సిపల్ అధికారుల సమక్షంలో హైడ్రా యంత్రాంగం ఈ భారీ ఆపరేషన్ నిర్వహించింది. ఐలాపుర్ లోని భూముల



విషయంలో యథాతథ స్థితిని కొనసాగించాలని 2013లో హైకోర్టు ఇచ్చిన తీర్పునకు అనుగుణంగా ఈ ఆపరేషన్‌ను నిర్వహించారు. హైకోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా 2.20 ఎకరాల్లో ముఖీం సోదరుడు ఎంఏ అజీం నిర్మించిన 6 అంతస్తుల 3 టవర్లను తొలగించారు. స్విమ్మింగ్‌పూల్‌తో సహా విలాసవంతంగా నిర్మించుకున్న ఇంటిని, ఇంటి చుట్టూ 40 ఎకరాల మేర గడీలు పెట్టి నిర్మించుకున్న ఫామ్ హౌస్‌ను, గుర్రాలకోసం నిర్మించిన శాలలను తొలగించారు. కోర్టు తీర్పులు పెండింగ్ ఉండగా, ఆ భూమితో ఎలాంటి సంబంధం లేని ముఖీంతో పాటు అతని అనుచరులు ఇష్టానుసారం అమ్మకాలు చేస్తుండడాన్ని ప్రభుత్వం సీరియస్‌గా పరిగణించింది.

ప్రజాప్రతినిధులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ వందల కోట్ల రూపాయిలు గడించడమే కాకుండా వ్యవస్థలన్నిటినీ మేనేజ్ చేసుకుంటూ కోట్లు గడించినట్టు ఆరోపణలు ముఖీమ్ మీద ఉన్నాయని హైడ్రా అధికారం తెలిపారు. మొత్తం 1263 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా, ఇప్పటికే కొన్ని ఇళ్లు నిర్మాణం జరిగిందని తెలిపారు. పేదలు కట్టుకున్న ఇళ్లను మినహాయించి ఖాళీగా ఉన్న 860 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రభుత్వం కాపాడిందని హైడ్రా అధికారులు తెలిపారు. ఈ భూమికి సంబంధించిన హైడ్రా అధికారులు తెలిపిన మరిన్ని వివరాలు.. సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ మండలం ఐలాపూర్ గ్రామంలోని 1 నుంచి 220 సర్వే నంబర్ల వరకూ 1263 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. నిజాం పాలకులకు చెందినదిగా ఇది రికార్డుల్లో ఉంది. విలీన ప్రక్రియ ప్రకారం ప్రభుత్వ భూమిగా రికార్డులకెక్కింది. 2003లో హైకోర్టు డివిజన్ బెంచ్ (W.A.No.10/98 & ఇతర కేసులు తేదీ: 04.07.2003 )ఇచ్చిన ఆదేశాల ప్రకారం అప్పటి జాయింట్ కలెక్టర్ 1263 ఎకరాలను ప్రభుత్వ భూమిగా ప్రకటించారు. 1980 దశకంలో అక్కడ రెండు లే




ఔట్‌లు వచ్చాయి. 495 ఎకరాలతో రాజగోపాల్‌నగర్ కాలనీ, 131 ఎకరాలతో విద్యుత్ ఎంప్లాయీస్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లే ఔట్‌లు వచ్చాయి. 1263 ఎకరాల భూమిలో 475 ఎకరాలు తమదంటూ ఓ కుటుంబం పట్టాలను చూపిస్తూ వస్తోంది. వీరంతా కోర్టును ఆశ్రయించి తుది తీర్పు కోసం ఎదురు చూస్తున్నారు. నిజాం పాలకల దగ్గర దివాన్‌గా ఉన్న వ్యక్తి దగ్గర ముఖీం తండ్రి పని చేసేవాడని, ఆయనతో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు 19 ఎకరాల భూమి ముఖీం తండ్రికి సమకూరిందని స్థానికులు చెబుతున్నారు. వాస్తవానికి ఇదంతా ప్రభుత్వ భూమే అయినప్పటికీ, ముఖీం తండ్రికి చెందిన 19 ఎకరాల భూమిలో కూడా లే ఔట్ వేసి అమ్మేసినట్టు చెబుతున్నారు. ఇప్పుడు ఆ 19 ఎకరాలతో పాటు, మరో 21 ఎకరాల మేర కబ్జా చేసి ఫామ్ హౌస్ నిర్మించినట్టు అక్కడి లే ఔట్ ప్లాట్ల యజమానులు ఆరోపిస్తున్నారు. 2013 లో హైకోర్టు ( W.A.M.P. No.263/2013) ఇచ్చిన ఆదేశాల ప్రకారం, సంబంధిత భూములపై యాజమాన్యం కలిగిన లేదా ఆక్రమణలో ఉన్న ఎవరైనా ఆ భూముల స్వరూపాన్ని మార్చకూడదు, ధ్వంసం చేయకూడదు అని స్పష్టం చేసింది. ఇలా కోర్టు వివాదాలు పెండింగ్‌లో ఉండగా, మూడో వ్యక్తిగా ముఖీం అనే వ్యక్తి అక్కడి భూములు తెగనమ్మడం ప్రారంభించాడు. స్టే ఆర్డర్‌ను పట్టించుకోకుండా అక్కడ నిర్మాణాలు చేపట్టాడు. 40 ఎకరాల విస్తీర్ణంలో ముఖీం ఫార్మ్ హౌస్ నిర్మించారు. అందులో ఈత కొలను నిర్మించి విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నారు. ప్రస్తుతం W.A. No.114, 115, 116/2013, 126/2013తో పాటు, A.S. No.520/2010 కేసులు హైకోర్టులో పెండింగ్‌లో ఉండి, తుది విచారణకు రానున్నాయి. ఈ నేపథ్యంలో అక్కడి భూమిని కాపాడాలని అమీన్ పూర్ తహసీల్దార్, హైడ్రా కమిషనర్ నివేదిక సమర్పించారు. హైకోర్ట్ ఇచ్చిన మధ్యంతర ఆదేశాల మేరకు యథాతథ స్థితిని కొనసాగిస్తూ, ఆక్రమణలను నివారించాలని కోరారు. దీంతో అమీన్‌పూర్ మండలం ఐలాపూర్ విలేజ్‌లోని ప్రభుత్వ భూములను రెవెన్యూ, మున్సిపల్, పోలీసు సహకారంతో హైడ్రా చర్యలకు శ్రీకారం చుట్టింది. ఇప్పటికే నిర్మించిన ఇళ్ల జోలికి వెళ్లకుండా కంచె వేసింది. కంచె వల్ల స్థానిక గ్రామస్తులకు, ఐలాపురం తండా నివాసితులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఖాళీగా ఉన్న భూమిని కాపాడుతూ ఫెన్సింగ్ వేసింది. హైకోర్టు ఆదేశాల ప్రకారం పెండింగ్‌లో ఉన్న రిట్ అప్పీలు తుది నిర్ణయం వచ్చే వరకు, సంబంధిత భూములను యథాతథ స్థితిలో పరిరక్షించడంలో భాగంగా హైడ్రా ఈ చర్యలు తీసుకుంది.

## పేదింటి ఆత్మగౌరవం ఇళ్ళు

**మొదటిపేజీ తరువాయి..**

నిరుపేదలు ఉన్నారు కావున మాకు ఇంకా 100 ఇల్లు రెండవ విడతల్లో ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వ గలరని సూచించగా మంత్రి స్పందించరు. గతంలో మంజూరైన మినీ స్టేడియంకు 2 కోట్ల రూపాయలు మంజూరు అయినవి, అవి సరిపోనం దున స్పోర్ట్స్ మినిస్టర్‌తో మాట్లాడి స్టేడియం పూర్తి అయ్యే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. కోడేరు నుండి బావాయిపల్లికి రోడ్డు నిర్మాణం చేయాలని ప్రజల కోరారు. ఎంఆర్ సి బిల్డింగు పైకప్పుకు 4 లక్షల రూపాయలు మంజూ రైన వని అన్నారు. కోడేరులో సిసి రోడ్ రోడ్ల నిర్మాణానికి 50 లక్షల రూపాయలు చేయించాలని నాయకులు, ప్రజలు కోరారు. కోడేరు మెన్ చౌరస్తాలలో ఒక 5 హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలని అన్నారు. కస్తూరిబా గాంధీ స్కూల్ కు మంచినీళ్ల ఇబ్బంది లేకుండా బోరు వేయించాలని గురుకుల పాఠశాలకు నూతన భవనం నిర్మించాలని అదేవిధంగా గతంలో ఉన్న 5వ 6వ, ఇంటర్మీడి యట్ విద్యార్థినీలు కోడేరులో చదివే విధంగా భవనాలు నిర్మించి తగు చర్యలు చేపట్టాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వరి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను త్వరగా ప్రభుత్వమే ఏర్పాటు చేసి దళారుల చేతిలో నుండి రైతులను కాపాడాలని మంత్రిని అడగడం జరిగింది. ఇలాంటి అనేక సమస్యలపై కోడేరు మండలం, గ్రామ ప్రజలు గౌరవ మంత్రి కృష్ణారావు ని అడగగా ఆయన ప్రజల యొక్క అవసరాలను ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మీరు అడిగిన వాటిని త్వరలోనే పూర్తిచేసే విధంగా చర్యలు చేపడతానని మీకు న్యాయం చేసే విధంగా ప్రజాపాలన మన కాంగ్రెస్ అండగా ఉంటుందని చెప్పి భరోసా ఇచ్చారు. మంత్రి వెంట కోడేరు మండల మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్ రావు, సురభి చలపతి రావు, సురేందర్ రెడ్డి జనంపల్లి సర్పంచ్ మహిపాల్ రెడ్డి, కొండ్రావు పల్లి సర్పంచ్ కొమ్మ కురుమయ్య, ముత్తిరెడ్డిపల్లి సర్పంచ్ నిరంజన్ గౌడ్, ఎత్తం మాజీ సర్పంచ్ సాయిని శ్రీని వాస్ రావు, పసుపుల డాక్టర్ గోపాల రావు, పసు పుల మల్లయ్య, మైలారం మాజీ సర్పంచ్ మశన్న, తీగలపల్లి రామాచారి,పసుపుల నాగేంద్రం, పోడేండ్ల సురేష్ యాదవ్,ఆది రాజు, చామంతి రాజుగ, ఆన మోని నాగేంద్రం, పోడెండ్ల మల్లేష్, రామ లక్ష్మణ్, మేస్త్రి స్వామి, పోడెంళ్ల జగన్, చల్ల నాగేశ్వర్రెడ్డి, బండారు విష్ణు, చిట్టి కోండ స్వామి, ఈ కార్యక్ర మంలో కోడేరు మండల కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## నిలిచిన కొనుగోళ్లు మండిపడ్డ హరీష్ రావు

**మొదటి పేజీ తరువాయి..**

రైతుల సమస్యలపై అరా తీసారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్‌లో ఉన్న రైతులు గత నాలుగు రోజులుగా పొద్దుతిరుగుడు, మొక్కజొన్న ధాన్యాలను కొనుగోలు చేయడం లేదని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. కొనుగోళ్లు నిలిచిపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామని రైతులు హరీష్ రావుకు వివరించారు. రైతుల సమస్యలను విన్న హరీష్ రావు వెంటనే అధికారులతో ఫోన్‌లో మాట్లాడి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిస్థితిని తక్షణం సమీక్షించి మార్కెట్ యార్డ్‌ను సందర్శించి సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. రైతుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని, పంట కొనుగోళ్లలో నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. నారాయణఖేడ్, ఆదిలాబాద్, నిజామాబాద్ ప్రాంతాల్లో జొన్న కొనుగోలు కేంద్రాలు ఇంకా ప్రారంభం కాలేదని, వెంటనే కేంద్రాలు ప్రారంభించి మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. మార్కెట్ యార్డులను అధికారులు తరచుగా సందర్శించాలని, చాలా ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో రైతులు తక్కువ ధరలకు పంటలను అమ్ముకుని నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంట మార్పిడి చేయమని సూచిస్తున్నారని, కానీ రైతులు పంట మార్పిడి చేసిన తర్వాత వాటిని కొనుగోలు చేసే వ్యవస్థ లేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెట్టే విధంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఇటీవల పలు జిల్లాల్లో వడగళ్ల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, రైతులకు సమయానికి రైతు బంధు అందించాలని కోరారు. అదేవిధంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. బీసీ డిక్లరేషన్ పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలను మోసం చేసిందని ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు అన్ని కుల వృత్తులను ప్రోత్సహించారని, ప్రస్తుత ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేస్తోందని అన్నారు. బీసీ విద్యార్థుల పీజీ రీయింబర్స్ మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. మొత్తం మీద రైతుల సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఈగల్ టీంతో డ్రగ్స్ కట్టడి

**మొదటి పేజీ తరువాయి..**

సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రత్యేకంగా "ఈగల్ టీం"ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ బృందం ద్వారా డ్రగ్స్ నియంత్రణ, అవగాహన కార్యక్రమాలు, పర్యవేక్షణ చర్యలు మరింత బలోపేతం చేయబడుతున్నాయని వివరించారు. మత్తు పదార్థాల వినియోగం వలన ఆరోగ్య సమస్యలు మాత్రమే కాకుండా కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు, నేరాలకు దారి తీసే పరిస్థితులు ఏర్పడుతున్నాయి అని పేర్కొన్నారు. మత్తు పదార్థాల నిర్మూలన అనేది కేవలం లా అండ్ ఆర్డర్ సమస్య మాత్రమే కాకుండా ఇది ఒక సామాజిక సమస్య, ప్రజా ఆరోగ్య సమస్య కూడా అని స్పష్టం చేశారు. కావున దీన్ని పూర్తి స్థాయిలో నిర్మూలించాలంటే అన్ని వర్గాల ప్రజలు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా మంచి మార్గంలో నడుచుకుంటూ తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని సూచించారు.జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రెండు ప్రత్యేక వార్డులను డి-అడిక్షన్ సెంటర్‌గా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సెంటర్‌లో ఎంత సీరియస్ కేసులైనా సమర్థవంతంగా చికిత్స అందించే నిపుణ వైద్యులు అందుబాటులో ఉన్నారని పేర్కొన్నారు. చికిత్సతో పాటు అవసరమైన మందులు, సేవలు ప్రభుత్వం తరఫున ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. యువత బాగుంటేనే దేశం బాగుంటుందని, అందువల్ల యువత మత్తు పదార్థాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పాఠశాల, కళాశాలలో యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేసి మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయంలో ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాల నిర్మూలన మరియు వాటి వల్ల కలిగే దుష్పరిణామాలపై నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఎస్పీ, ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు, సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో వైద్యులు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చదువును నమ్ముకుని ఉన్నతంగా ఎదగాలి

**మొదటిపేజీ తరువాయి..**

మేడిపల్లి సత్యం, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, అదనపు కలెక్టర్, రెవిన్యూ, లక్ష్మీ కిరణ్, ఆర్డీవో మహేశ్వర్, నగరం మేయర్ శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. ఏప్రిల్ నెలలో మహనీయులు జన్మించారన్నారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ చదువుతోనే జ్ఞానం లభిస్తుందని.. జ్ఞానంతో మన సమస్యలు మనమేపరిష్కరించుకుని శక్తి వస్తుందని పేర్కొన్నారు. తన భార్య సావిత్రిబాయికి చదువు చెప్పి ఉపాధ్యాయురాలు చేసిన ఘనత ఆ మహనీయుడి సొంత మని గుర్తు చేశారు. మేయర్ శ్రీనివాస్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి పూలే ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. సామాజిక అడ్డంకులను దాటుకుని బాలికలు చదువుకునేలా పాఠశాలలు ఏర్పాటు చేశారన్నారు. డిప్యూటీ మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్న పూలే.. అన్నివర్గాల అభ్యున్నతికి కృషి చేశాడని వివరించారు. ఈ సందర్భంగా పలువురు పూలే జీవితం గురించి వివరించారు. అనంతరం అంబేద్కర్, పూలే ఆలోచనలపై రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

## బహుజనుల ఆరాధ్యదైవం జ్యోతిరావు పూలే

**ఇన్చార్జి ప్రిన్సిపల్ ఆర్ పిచ్చిరెడ్డి**

**ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వేముల**

**కోదాడ, అక్షిత ప్రతినిధి:** మానవజాతికి వెలుగు, మనుషులంతా ఒక్కటే అని చాటి, మట్టి మనుషులకు అక్షరాలను నేర్పిన బహుజనుల ఆరాధ్య దైవం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు కె. ఆర్ .ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల కోదాడలో ఎన్.ఎస్.ఎస్. విభాగం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. తెలుగు లెక్చరర్ ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారి వేముల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ



కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ రణబోతు పిచ్చిరెడ్డి పాల్గొని జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పించి ఆయన మాట్లాడుతూ... అందరికీ చదువు అందుబాటులో ఉండాలని, స్త్రీలు చదువుకొని సమాజంలో గౌరవంగా ప్రస్థానం కొనసాగించాలని, ఆనాడే విద్యాలయాలు స్థాపించి, సామాన్యులకు విద్యను అందించిన మహోన్నత వ్యక్తని ఆయన అన్నారు. అంటరానితనంపై, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకై పాటుపడిన మొట్టమొదటి సంఘసంస్కర్త అని అన్నారు. పూలే ఆశయ సాధనకై అందరూ ఆయన చూపించిన మార్గంలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కె.ఆర్.ఆర్ డిగ్రీ కళాశాల హిస్టరీ అసిస్టెంట్ ప్రొఫెసర్ గుణగంటి సైదులు, చరిత్ర ఉపన్యాసకులు రేపాకుల గురవయ్య, దొనకొండ శ్రీనివాసరావు, దస్లీ మొదలగువారు పాల్గొన్నారు.

## ఉచిత రేషన్ బియ్యం పంపిణీకి కేంద్రం నిర్ణయం

**మూడు నెలల సరఫరా - పేదలకు ఉపశమనం**

**అక్కెనపల్లి సైదులు**



**రామన్నపేట, అక్షిత ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద దేశవ్యాప్తంగా ఏప్రిల్, మే, జూన్ నెలలకు ఉచిత రేషన్ బియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించినట్లు బీజేపీ యువమోర్చా యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి సైదులు తెలిపారు. వేసవికాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా ముందస్తుగా మూడు నెలల రేషన్ బియ్యం ఇవ్వడం కేంద్రం తీసుకున్న మంచి నిర్ణయమని ఆయన పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కేంద్ర ప్రభుత్వం 5 కిలోల బియ్యం అందజేస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం అదనంగా 1 కిలో బియ్యం ఇస్తోందని తెలిపారు.ఒక్క కిలో బియ్యంపై కేంద్ర ప్రభుత్వం సుమారు రూ.32 ఖర్చు చేస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం రూ.3 మాత్రమే వెచ్చిస్తోందని ఆయన వివరించారు. ప్రతి సంవత్సరం ఉచిత రేషన్ కోసం కేంద్రం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని అన్నారు. పేదల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న ఈ నిర్ణయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవా లని ఆయన కోరారు.

## రాత్రి 9 దాటిందంటే బస్టాండ్‌లో
# మరుగుదొడ్లు మూత

**ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు**

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ లో రాత్రి 9 దాటిందంటే మరుగుదొడ్లు మూత వేసుకొని ఉంటున్నాయి. ఆ సమయంలో జిల్లా కేంద్రం నుండి ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు వేచి ఉన్న ప్రయాణికులకు అత్యవసర సమయంలో మరుగుదొడ్లు లేకపోవడం ఇబ్బందికరంగా మారింది. జిల్లా కేంద్రంలో ఈ విధంగా మూత పడి ఉంటే ఎలా అని ప్రయాణికులు కోరుతున్నారు. ఇప్పటికైనా నాగర్కర్నూల్ డిపో మేనేజర్




స్పందించి రాత్రి 12 గంటల సమయం వరకు మరుగుదొడ్లు అందుబాటులో ఉంచాలని ప్రయాణికులు కోరుతున్నారు.





# నిర్మల్‌లో ఘనంగా 'వారసత్వ సంబురాలు'

**ముఖ్య అతిథిగా రిటైర్డ్ ఐఎఎస్ పార్థసారథి హాజరు**

**నిర్మల్, అక్షిత ప్రతినిధి:** నిర్మల్ పట్టణంలోని సిటీ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో శనివారం 'వారసత్వ సంబురాలు' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఐఎఎస్ అధికారి, మాజీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చరిత్ర, వైద్య వృత్తి, సంస్కృతి, సాంప్రదాయాలపై జిల్లా రచయితలు రచించిన పలు పుస్తకాలను ఈ సందర్భంగా ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. జిల్లాలో రచయితలు విశేషంగా సాహిత్య సృష్టి చేస్తున్నారని, ముఖ్యంగా మహిళా రచయితలు ముందుకు రావడం గర్వకారణమని పేర్కొన్నారు. అనంతరం వైద్యులను శాలువాలతో సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, జిల్లా వైద్యులు, కార్యక్రమ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# చదువుకోవాల్సిన పిల్లలు మామిడితోటల బాట

**విద్యార్థులతో పనులు చేపిస్తున్న యజమానులు**

**ప్రతిరోజు 20 వాహనాలలో వందల మంది విద్యార్థుల తరలింపు**

**పెద్దకొత్తపల్లి మండలం నుండి నాగర్కర్నూల్ వైపు**

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:**



పలక బలపం బట్టి పాఠశాలకు వెళ్లాల్సిన విద్యార్థులు పొలం బాట పడుతున్నారు. ఒక సీజన్లో పత్తి చేల బాట, మరో సీజన్లో మామిడి తోటల బాట పడుతూ విద్యార్థులు పాఠశాలకు దూరమవుతున్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని పెద్దకొత్తపల్లి మండలం కల్వకోల్ పెద్దకొత్తపల్లి సాతాపూర్ నక్కలపల్లి తదితర గ్రామాల నుండి 18 సంవత్సరాలలోపు పిల్లలు ప్రతిరోజు వందల మంది విద్యార్థులు మామిడి తోటల కాయలు తెంపేందుకు వెళ్తున్నారు. మరి బుల్లోరా వాహన దారు లు టాప్ పైన కూర్చోబెట్టుకొని ప్రాణాలు అరిచేతులు పెట్టుకొని విద్యార్థులు ప్రయాణం చేస్తున్నారు. గత రెండు సంవత్సరాల క్రితం ఓ బుల్లోరా వాహనం పైన పిల్లల కూర్చోబెట్టుకొని సడన్ బ్రేక్ వేయడంతో ఓ విద్యార్థి మృతి చెందిన సంఘటన అందరికి తెలిసిన విషయమే. ఇలా విద్యార్థులను వాహనదారులు కిక్కిరిచ్చి విద్యార్థుల తరలిస్తున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ మరియు పోలీస్ శాఖ విద్యార్థుల వైపు ఒకసారి చూసి విద్యార్థులను పొలాలకు వెళ్లకుండా అరికట్టవలసిన బాధ్యత ఉన్నది. అదేవిధంగా జిల్లా పరిషత్తు హైస్కూల్లో చదువుతున్న విద్యార్థులే ఎక్కువగా ఉన్నారు. ఉన్నత పాఠశాలలో ఉన్నటువంటి ఉపాధ్యాయులు విద్యార్థుల వైపు ఒకసారి దృష్టి పెట్టి వారిని పనులకు వెళ్లకుండా తల్లిదండ్రులలో మరియు పిల్లల్లో అవగాహన కల్పించ వలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

# పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాకు చెక్

**450 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం స్వాధీనం**

**నిందితులపై క్రిమినల్ కేసులు నమోదు**



**భద్రాద్రి కొత్తగూడెం/ అక్షిత బ్యూరో:** జిల్లాలో పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ (పిడిఎస్) కింద పేదలకు పంపిణీ అయ్యే రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన సమన్వయ దాడుల్లో మొత్తం 450 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. శనివారం తెల్లవారుజామున సుమారు 1:45 గంటల సమయంలో సివిల్ సప్లై అధికారులు, పోలీస్ శాఖ సంయుక్తంగా నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో భాగంగా ఇల్లెందు మండలం రేపల్లెవాడలోని కోట మైసమ్మ ఆలయం సమీపంలో అక్రమంగా వాహనాలకు ఎక్కిస్తున్న 200 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఒక లారీ, ఒక బొలెరో వాహనాలను అదుపులోకి తీసుకుని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు.అదే విధంగా టేకులపల్లి మండలంలో మరో ఘటనలో సుమారు 250 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని ఇతర రాష్ట్రానికి అక్రమంగా తరలించే ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. ఈ బియ్యాన్ని ఛత్తీస్‌గఢ్‌కు మళ్లించే యత్నం జరిగినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది.ఈ రెండు ఘటనలపై సవివర విచారణ కొనసాగుతోందని, సంబంధిత నిందితులపై తెలంగాణ స్టేట్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ (టీజీపీడీఎస్) కంట్రోల్ ఆర్డర్ నిబంధనలు భారతీయ న్యాయ సంహిత (బి ఎన్ ఎస్) కింద క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం పేదల కోసం అందిస్తున్న రేషన్ బియ్యాన్ని దారి మళ్లించడం తీవ్రమైన నేరమని, ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. జిల్లాలో ఇలాంటి అక్రమ కార్యకలాపా లను పూర్తిగా అరికట్టేందుకు నిరంతర తనిఖీలు, దాడులు కొనసాగుతాయని చెప్పారు. ఈ దాడుల్లో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, సివిల్ సప్లై అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా లేదా నిల్వలపై సమాచారం ఉన్నవారు ముందుకు వచ్చి అధికారులకు తెలియజేయాలని, సమాచారదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని వేణుగోపాల్ విజ్ఞప్తి చేశారు.

# ఉడిమిళ్ళ గ్రామంలో ఉడిమిళ్ళ గ్రామంలో నూతన గిరిజన ఆశ్రమ పాఠశాల భవనం కొరకు స్థలం కేటాయింపు

### గ్రామ సర్పంచ్ రామావత్ భాస్కర్ నాయక్

**అచ్చంపేట, అక్షిత ప్రతినిధి:**
పదర మండలం ఉడిమిళ్ళ గ్రామంలో గల గిరిజన ఆశ్రమ పాఠశాల నూతన భవనానికి గ్రామ సర్పంచ్ రామావత్ భాస్కర్ నాయక్ సహకారంతో గ్రామంలో 2 ఎకరాల భూమిని కేటాయిస్తూ గ్రామ పంచాయతీ ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది. గ్రామంలో గల గిరిజన ఆశ్రమ పాఠశాల నిర్మాణం జరిగి 40 ఏండ్లు గడచి అది శిథిలావస్థలో ఉన్న విషయాన్ని సర్పంచ్ స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీ కృష్ణ దృష్టికి తీసుకెళ్ళగా ఎమ్మెల్యే గ్రామంలో స్థలం ఉంటే చూడమని సర్పంచ్ కి తెలుపగా గ్రామంలో గల గ్రామ కంఠంలో 2 ఎకరాల భూమిని గుర్తించినట్లు తెలుపగా ఎమ్మెల్యే వెనువెంటనే స్పందించి గిరిజన శాఖ డి.ఈ.కి స్థల పరిశీలన చేయమని ఆదేశాలు జారి చేయగా డి.ఈ ఎ.ఈ. ఆదేశానుసారం అప్పాపూర్ ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు మరియు స్థానిక ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభ స్థల పరిశీలన చేయగా వారు తెలుపుతూ ఇట్టి విషయాలను పై అధికారులకు తెలియజేస్తామని తెలిపారు. ఇట్టి విషయంలో స్థానిక




సర్పంచ్, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు అడగ్గానే స్పందించిన ఎమ్మెల్యేకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామావత్ భాస్కర్‌తో పాటు ఉప సర్పంచ్ కామిరెడ్డి లక్ష్మమ్మ, వార్డు సభ్యులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామాంజనేయులు, ఉపాధ్యక్షులు అవుట కుమార, మద్దిమడుగు దేవాలయం డైరెక్టర్ నాగిరెడ్డి, గ్రామ పెద్దలు పరమేశ్వర రావు, మల్లేశ్వర రావు, శివశంకర్ , గ్రామ కార్యదర్శి శంకర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నాయనోనిపల్లి మైసమ్మ సమీపంలో మిషన్ భగీరథపై ప్లాన్ లీకేజీ

**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:**
పెద్దకొత్తపల్లి మండలంలోని నాయనోనిపల్లి మైసమ్మ దేవాలయం సమీపంలో మిషన్ భగీరథ పైప్లాన్ లీకేజీతో నీరు వృథా అవుతోంది. నెలరోజులుగా సమస్య కొనసాగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీటి కొరత ఉన్న వేళ ఇలా వృథా కావడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వెంటనే లీకేజీని సరిచేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.



# సిద్దిపేట సురక్ష నేత్రలో భాగంగా గ్రామాల్లో సి.సి.టి.వి కెమెరాల ఏర్పాటు అవసరం

### అడిషనల్ డిసిపి (ఎఆర్) సుభాష్ చంద్రబోస్...

**నంగునూరు, అక్షిత ప్రతినిధి:**
రాజగోపాల్‌పేట్ పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు మరియు ఉప సర్పంచులతో సి.సి.టి.వి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ డిసిపి (ఏఆర్) సుభాష్ చంద్రబోస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు డిసిపి మాట్లాడుతూ
సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్,ఐపీఎస్ చేపట్టిన 'సిద్దిపేట సురక్ష నేత్ర' కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రామాలలోని ప్రధాన కూడళ్లు, ముఖ్యంగా గ్రామ ప్రవేశ మరియు నిష్క్రమణ మార్గాలలో తప్పనిసరిగా సి.సి.టి.వి కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. సి.సి.టి.వి కెమెరాలు ఉండటం వల్ల నేరాలు తగ్గుతాయని, ఒకవేళ ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే నేరస్తులను త్వరగా పట్టుకోవడానికి ఈ కెమెరాలు 'మూడవ కన్ను'లా పనిచేస్తాయని పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు ప్రజలు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని,




గ్రామ రక్షణ కోసం సి.సి.టి.వి కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసిపి రవీందర్ ,సిద్దిపేట రూరల్ సిఐ శ్రీను,రిజర్వ్ ఇన్స్పెక్టర్ తిరుపతి , రాజగోపాల్‌పేట్ ఎస్సై వివేక్ , నంగునూరు మండల సర్పంచులు, ఉప సర్పంచులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వీధుల్లో చెత్త చేయరాదు

### షాపు యజమానులు మున్సిపల్ వాహనాలకు చెత్త అందించాలి

### కాంగ్రెస్ నాయకులు వార్డ్ కౌన్సిలర్ పాశం శ్రీనివాస్

**కోదాడ, అక్షిత ప్రతినిధి:** వార్డు పరిశుభ్రత మనందరి బాధ్యత అని వీధుల్లో చెత్త వేయకుండా షాపు యజమానులు మున్సిపల్ వాహనాలకు చెత్త అందించాలని 32వ వార్డ్ కాంగ్రెస్ నాయకులు వార్డు కౌన్సిలర్ పాశం శ్రీనివాస్ అన్నారు శనివారం హుజూర్నగర్ రోడ్డు లోగల మెయిన్



డ్రైనేజీలలో చెత్త పూడిక తీసే కార్యక్రమాలు చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణ కార్యక్రమాలు నిర్వహిస్తుందని దానిలో భాగంగా ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకున్నట్లయితే మనం ఆరోగ్యంగా జీవించవచ్చని అన్నారు తమ వార్డులో మున్సిపల్ కామాటీలచే పారిశుద్ధ పనులు ప్రారంభించి మురికి కాలువ లు శుభ్రం చేయించి వార్డు లో పర్యటించారు . వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్న ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి సహకారంతో మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం సహకారంతో పనులు నిర్వహిస్తానని వారు అన్నారు ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతికి ఘన నివాళులు

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్,ఎంపీ కావ్య, కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, సత్యశారద

**కాజిపేట్, అక్షిత ప్రతినిధి:** మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా వరంగల్ నగరంలోని ములుగు రోడ్డులో ఉన్న పూలే విగ్రహానికి ప్రజాప్రతినిధులు ఘనంగా నివాళులు అర్పించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య , శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ ,వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు సత్యశారద , చాహత్ బాజ్ పాయ్ తో కలిసి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి,పూలే సేవలను స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ, మహాత్మా జ్యోతి రావ్ పూలే సమాజంలో సమానత్వం, విద్యా ప్రాధాన్యత, మహిళల





సాధికారత కోసం చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆలోచనలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డ చదువుకి అండగా నిలిచిన ఉప్పల వెంకటేష్

**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి:**
కల్వకుర్తి నియోజకవర్గం, కల్వకుర్తి మున్సిపల్ పట్టణానికి చెందిన పెంకుల జాహ్నవి తండ్రి మదన్ కల్వకుర్తి ఒక ప్రైవేటు పాఠశాలలో 8వ తరగతి చదువుతుంది.అమ్మాయి చదువు ఫీజు కట్టడం ఇబ్బందిగా ఉందని రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ,బిఆర్ఎస్ నాయకులు ,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్న దృష్టికి



తీసుకెళ్లగా అమ్మాయి చదువుకు ఫీజు 10,000/- రూపాయలు చెల్లించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం కల్వకుర్తి నాయకులు దాచేపల్లి శ్రీనివాసులు, గంధం కిరణ్ ప్రసాద్ గంప శ్రీనివాసులు, పూరి రమేష్, ఉప్పల వెంకటేశ్ సైన్యం దారమోని గణేష్, ఆకారపు శివకుమార్ పోల నరేష్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.



# శిథిలావస్థలో పాఠశాల భవనం..?

## మల్లోని చెరువు తండా విద్యార్థులు చదువుకునేది ఎలా..?

**అచ్చంపేట, అక్షిత ప్రతినిధి:** అచ్చంపేట నియోజకవర్గంలోని లింగాల మండల పరిధిలోని మల్లోనీ చెరువు తండా గ్రామంలో పాఠశాల భవనం శిథిల వ్యవస్థకు చేరింది. విద్యార్థులు చదువుకోవాలంటే నాన్న తిప్పలు పడుతున్నారు. వర్షాకాలం వచ్చిందంటే ఎవరిల్లు వాళ్లే ఉండి చదువుకోవాల్సి వస్తుంది. గత ప్రభుత్వం హాయంలో 7 లక్షల నిధులు



మంజూరు చేశారు. అట్టి నిధులతో పిల్లర్ల వరకు కంప్లీట్ చేశారు. డబ్బులు సరిపోవటం లేదని మధ్యలో నిలిపివేశారు. పాత భవనం స్థితుల వ్యవస్థకు చేరి పెచ్చు లుడుతుంది. అందులోకి ఎవరు వెళ్లకుండా ప్రమాదం జరగకుండా తాళం వేశారు. విద్యార్థులు విద్యను అభ్యసించాలంటే పక్కన ఉన్నటువంటి అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి విద్యార్థులు మరియు పాఠశాల విద్యార్థులు కలిపి చదువుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా కొత్త సర్పంచుల పాలనలో పాఠశాల భవనం మంజూరు అవుతుందని ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి గ్రామంలో పాఠశాల భవనం నిర్మించే విధంగా కృషి చేస్తారని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

### సామాజిక విప్లవ పితామహుడు

# జ్యోతిరావు పూలేకి ఘన నివాళులు

## కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షులు వంచ శ్రీనివాస్ రెడ్డి

**కరీంనగర్, అక్షిత బ్యూరో:** ప్రముఖ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే ద్విశతాబ్ది జయంతి సందర్భంగా పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు వంచ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ మాజీ ఉపాధ్యక్షులు సందబోయిన రాజేశం మరియు మాజీ ప్రధాన కార్యదర్శి నాగుల బాలా గౌడ్ ఆ మహనీయుని స్మృతికి ఘన నివాళులు




అర్పించడం జరిగింది.

అంటరాని తనం, కుల వ్యవస్థ నిర్మూలనకు జ్యోతిరావుపూలె జీవితాంతం కృషి చేశారు. సామాజిక సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే. విద్య ప్రాముఖ్యతను సమాజానికి తెలియజేసిన వ్యక్తి జ్యోతిరావు పూలే అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి ధామర సత్యం, వాణిజ్య సేల్ రాష్ట్ర మాజీ కార్య నిర్వాహక కార్యదర్శి ఎలిమిళ్ల కిషన్, వాణిజ్య సేల్ రాష్ట్ర మాజీ కార్యదర్శి ఇట్ట మల్లేశం,పార్లమెంట్ మాజీ ప్రధాన కార్యదర్శి తీగుట్ల రమేష్ కుమార్, ఎ స్సి సేల్ పార్లమెంట్ మాజీ అధ్యక్షుడు బోలు మళ్ళా సదానందం,లొంక భాస్కర్ శర్మ, కళ్యాడపు నరేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# నిర్వహణలో నిర్లక్ష్యం!

## రామన్నపేట మండలం నీర్నెములలో నిరుపయోగంగా నీటి తొట్టి

## గ్రామాల్లో శిథిలమైన నీటి తొట్లు

## దాహంతో మూగజీవాలు విలవిల పట్టించుకోని అధికారులు

## పట్టించుకోని గ్రామ సర్పంచ్, కార్యదర్శి

**రామన్నపేట, అక్షిత ప్రతినిధి:**
ఎండాకాలంలో మూగజీవాల దప్పిక తీర్చడానికి ఏర్పాటు చేసిన నీటి తొట్లు నిరుపయోగంగా మారాయి. గ్రామ సర్పంచ్, పంచాయతీ అధికారులు వాటి నిర్వహణను పట్టించుకోకపోవడంతో పశువులు దాహంతో అలమటిస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో వీటిని ఉపాధి హామీ పథకం, పంచాయతీ నిధులతో గ్రామాల్లో నిర్మించారు. ఒక్కో నీటి తొట్టిని ఏర్పాటు చేశారు. అయితే ఈ నీటి తొట్లు కొన్ని



గ్రామాలకే పరిమితమయ్యాయి. రామన్నపేట మండలంలో ఏ ఒక్క గ్రామంలో నీటి తొట్లు లేవు. అయితే నీటి తొట్లు ఉన్న చోట నిర్వహణ కరువై ధ్వంసమయ్యాయి. నీటి తొట్లు అందుబాటులో లేక రైతులు పశువులను వ్యవసాయ బోరుబావుల వద్దకు తోలుకొని పోయి దప్పిక తీరుస్తున్నారు. మండలంలో నీటి తొట్ల ఆనవాళ్లు లేకుండా పోయాయి. సర్పంచ్, పంచాయతీ అధికారులు ఇప్పటికైనా నీటి తొట్లను నిర్మించి మూగజీవాల దాహార్తిని తీర్చాలని రైతులు కోరుతున్నారు.

# మాదకద్రవ్యాలు, వాటి దుష్ప్రభావాల మీద విస్తృత స్థాయిలో అవగాహన

**మహబూబ్‌నగర్,అక్షిత ప్రతినిధి:**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా ఔషధ నియంత్రణ పరిపాలన (డి.సి.ఏ) శాఖ ఆధ్వర్యంలో శనివారం మహబూబ్‌నగర్ క్లాక్ టవర్ వద్ద నిర్వహించిన అవగాహన ర్యాలీలో జిల్లా కలెక్టర్ కలెక్టర్ ఖుష్బూ గుప్తా ముఖ్య




అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, ఎస్.పి. డి.జానకితో కలిసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం క్లాక్ టవర్ నుంచి తెలంగాణ చౌరస్తా వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.

"ఔషధ నియంత్రణ బలోపేత దినోత్సవం" అనే థీమ్‌తో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజల్లో నాణ్యమైన ఔషదాల వినియోగం, అలవాటు కలిగించే మందుల దుర్వినియోగాన్ని నివారించడం, సురక్షితమైన, నాణ్యమైన ఔషధాలను అందించడం, మాదకద్రవ్యాల వ్యసనం వాటి దుష్ప్రభావాల మీద విస్తృత స్థాయిలో అవగాహన




కల్పించారు. ర్యాలీలో పోలీస్ శాఖ ఈగల్ టీమ్ అధికారులు, ఔషధ నియంత్రణ శాఖ సిబ్బంది,కెమిస్ట్లు, మెడికల్, ఫార్మసీ కళాశాలల విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. విద్యార్థులు నినాదాలుఅ చేస్తూ, ప్లే కార్డు లు ప్రదర్శిస్తూ మత్తు పదార్థాల వినియోగం, మాదకద్రవ్యాల వ్యసనం, వాటి దుష్ప్రభావాలు, అలాగే యాంటీబయాటిక్స్‌ను అధికంగా వాడడం వల్ల కలిగే ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.తర్వాత తెలంగాణ చౌరస్తా, శివం కన్వెన్షన్ హాల్‌లో సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి.వెంకటేశ్వర్లు, జిల్లా ఔషధ నియంత్రణ శాఖ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా రీజియనల్ అసిస్టెంట్ డైరెక్టర్ దినేష్ కుమార్,వన్ టౌన్ సి. ఐ.అప్పయ్య, టూ టౌన్ సి. ఐ. ఇజాజ్ అహ్మద్, అధికారులు, పోలీసు శాఖ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక ఉద్యమాల పితామహుడు మహాత్మ జ్యోతిరావు పూలే

**ఆసిఫాబాద్ అక్షిత ప్రతినిధి:** సామాజిక ఉద్యమాల పితామహుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కే వి పి ఎస్) జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ అన్నారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోనీ ప్రజా సంఘాల కార్యాలయం పూలే 200వ




జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు పూలె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా దుర్గం దినకర్ మాట్లాడుతూ.. స్త్రీ విద్య కోసం ముఖ్యంగా తక్కువ కులాల బాలికల కోసం పాఠశాలలు స్థాపించారనీ అన్నారు.

సత్యశోధక్ సమాజ్ స్థాపించి కులరహిత సమాజం కోసం మహాత్మ జ్యోతిరావు పూలే పాటుపడ్డారని అన్నారు.

వితంతువుల సంక్షేమం కోసం వితంతువులకు గృహాలను స్థాపించి, వారి పునర్వివాహాలను ప్రోత్సహించారనీ అన్నారు

అంటరానితనం నిర్మూలన కోసం అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త అనీ అన్నారు. భారతదేశంలో కుల వ్యవస్థ వేల సంవత్సరాల నుండి కొనసాగుతూ ఇప్పటికి బలమైన శక్తిగా మనగలుగుతుందని అన్నారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ మార్పుల కారణంగా కుల వ్యవస్థలోను అది నిర్వహించే పాత్రలోనూ అనేక మార్పులు వచ్చినప్పటికీ కుల వ్యవస్థ యొక్క అనీచివేత దాని పాత్ర ప్రజలను ఇంకా చీల్చి ఉంచే దాని శక్తి ఇంకా బలంగానే కొనసాగుతుందని అన్నారు. మన రాజ్యాంగం స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, వంటి విలువలను బలంగా ప్రతిపాదించినప్పటికీ కులతత్వం కుల వ్యవస్థ ఇంకా బలంగా కొనసాగడం దురదృష్టకరమని అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే పోరాట స్ఫూర్తితోనే అస్పృశ్యత అంటరానితనానికి వ్యతిరేకంగా బ్రాహ్మణత్వానికి వ్యతిరేకంగా బిజెపి మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గేడం టికానంద్ గోడిసెల కార్తిక్ సిఐటియు జిల్లా కార్యదర్శి ఐ రాజేందర్ టీ ఎ జి ఎస్ జిల్లా కార్యదర్శి నేర్పెల్లి అశోక్ జిల్లా ఉపాధ్యక్షులు కోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా కొనసాగుతున్న పదో తరగతి మూల్యాంకనం

### ఇప్పటి వరకు 99675 జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తి

### డీఈఓ రమేష్ కుమార్





**నాగర్‌కర్నూల్, అక్షిత ప్రతినిధి:** పదో తరగతి పరీక్షల జవాబుపత్రాల మూల్యాంకనం సజావుగా జరుగుతోందని, అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో ప్రక్రియ కొనసాగుతోందని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు.

శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో ఈనెల 1వ తేదీ నుండి కొనసాగుతున్న పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకన కేంద్రాన్ని తనిఖీ ఆయన చేశారు.

వివిధ సబ్జెక్టులకు సంబంధించి జరుగుతున్న మూల్యాంకన ప్రక్రియను నిశితంగా పరిశీలించారు. మూల్యాంకనంలో పాల్గొన్న ఎగ్జామినర్ల పనితీరును పరిశీలించారు.

ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మూల్యాంకన ప్రక్రియ కోడింగ్, డీ కోడింగ్ సజావుగా నిర్వహించాలని సూచించారు. మార్గదర్శకాలకు అనుగుణంగా మూల్యాంకన ప్రక్రియ సజావుగా నిర్వహించేలా పలు సూచనలిచ్చారు. మౌలిక వసతులు, భద్రతా చర్యలు, రికార్డుల నిర్వహణ, మార్కుల నమోదు ప్రక్రియ తదితర అంశాలను పరిశీలించారు.

నేటి వరకు 99675 పదో తరగతి జవాబు పత్రాలను మూల్యాంకనం పూర్తి చేయడం జరిగిందన్నారు.

తెలుగు, ఇంగ్లీష్, హిందీ, గణితం సబ్జెక్టుల జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియ పూర్తి అయ్యిందని, బయోసైన్స్ సబ్జెక్టుకి సంబంధించిన జవాబు పత్రాల డీకోడింగ్ ప్రక్రియ ప్రారంభించినట్లు ఆయన తెలిపారు.

నేటి వరకు 1,36,291 జవాబు పత్రాలు జిల్లాకు వచ్చాయని ఈనెల 13వ తేదీన జరగనున్న సోషల్ పరీక్ష అనంతరం జిల్లాకు కేటాయించిన జవాబు పత్రాలు రానున్నట్లు డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు.

మూల్యాంకన కేంద్రంలో కురుమయ్య, రాజశేఖర్ రావు, లతదేవి, సత్యనారాయణ రెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్ల శెట్టి తదితరులు పాల్గొన్నారు.

# నిమ్నవర్గాల విద్యా, సామాజిక స్ఫూర్తి ప్రదాత జ్యోతి బా పూలే

### తెలంగాణ దళిత సేన ఆధ్వర్యంలో ఘనంగా జయంతి ఉత్సవాలు



**వరంగల్, అక్షిత బ్యూరో:** శనివారం మహాత్మా జ్యోతి బా పూలె 199 జయంతి సందర్భంగా తెలంగాణా దళిత సేన వ్యవస్థాపకులు జన్ను అనిల్ కుమార్, కొత్తూరి యాకెందర్ ఆధ్వర్యంలో దేశాయిపేట్ లోని నెహ్రూ మెమోరియల్ స్కూల్ వద్ద ఉన్న జ్యోతి బా పూలె విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.

అనంతరం వారు మాట్లాడుతూ మహాత్మా జ్యోతి రావ్ పూలె 1826 ఏప్రిల్ 11న పూణే, మహారాష్ట్రలో జన్మించారు. వీరు అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు, మహిళలు అణగారిన కులాల ప్రజలకు విద్యను అందించడంలో ఆయన చేసిన కృషి సహా అనేక రంగాలకు ఆయన సేవలు విస్తరించాయి.వారి సతీమణి సావిత్రిబాయి పూలే , భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులు. పూలే 1848లో పూణేలోని తాత్యాసాహెబ్ భిడే నివాసం లేదా భిడేవాడలో బాలికల కోసం తన మొదటి పాఠశాలను ప్రారంభించారు. తన అనుచరులతో కలిసి, నిమ్న కులాల ప్రజలకు సమాన హక్కులను సాధించడానికి సత్యశోధక్ సమాజ్ (సత్య అన్వేషకుల సంఘం) ను స్థాపించారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు కులాలకు చెందిన ప్రజలు భాగం కావచ్చు అని పిలుపునిచ్చారు. వీరు 28 నవంబర్ 1890 పూణేలో చని పోయారన్నారు. మహనీయుని విగ్రహం పెట్టిన సామాజిక వేత్త డా, పాలడుగుల సురేందర్ కి ఈ సందర్బంగా కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జన్ను నూతన్ బాబు, పోగుల రాముడు, డా,గణిపాక క్రాంతి, జన్ను రంజిత్ కుమార్, జన్ను నాగరాజు, జన్ను సుబ్రహ్మణ్యం, బసనబోయిన కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# సమానత్వం కోసం పోరాడిన తత్వవేత్త జ్యోతిరావు పూలే

### ఆయన ఆశయాలు స్ఫూర్తి దాయకం

### నీలం మధు ముదిరాజ్



**పటాన్‌చెరు, అక్షిత ప్రతినిధి:** మనుషులంతా అన్ని రంగాల్లో సమానత్వంతో జీవించాలని, ఆధిపత్య విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ తన జీవితాన్ని ధారపోసిన భారతీయ సామాజిక తత్వవేత్త, బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అని, ఆయన ఆశయాలు, కార్యాచరణ నేటికీ స్ఫూర్తిదాయకమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు. శనివారం చిట్కుల్ లోని ఆయన నివాసంలో మహాత్మా జ్యోతిబా పూలె 200వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.పూలె చిత్ర పటానికి నీలం మధు పూల మాల వేసి నివాళ్లు అర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక దార్శనికుడుగా, సంఘసంస్కర్తగా,వర్ణ వివక్ష వ్యతిరేక పోరాటానికి బాటలు వేసిన మహనీయుడు పూలే అన్నారు. వివక్షలేని సమానత్వ సమాజం కోసం జీవితాంతం శ్రమించిన గొప్ప సామాజిక తత్వవేత్త జ్యోతిబా పూలే అని కొనియాడారు.పూలే ఆశయాలు, ఆశలకు అనుగుణంగా సంబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన సాగిస్తున్నారని స్పష్టం చేశారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా దశాబ్దాలుగా ప్రజల న్యాయబద్ధ డిమాండ్డైన బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ కోసం అసెంబ్లీలో తీర్మానం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.



# డీ-అడిక్షన్ సెంటర్ పరిశీలన

### బాధితులకు కౌన్సెలింగ్

### పరిశీలించిన కలెక్టర్లు,పోలీస్ కమిషనర్

**వరంగల్, అక్షిత బ్యూరో:** ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం వరంగల్‌లోని ఎంజీఎం హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ సెంటర్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్పాయ్ సంయుక్తంగా పరిశీలించారు.





ఈ సందర్భంగా కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలు, పునరావాస కార్యక్రమాలు, రోగులకు అందిస్తున్న సౌకర్యాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. వ్యసనాల నుంచి బయట పడేందుకు రోగులకు అవసర మైన మానసిక బలం అందించేందుకు కౌన్సెలింగ్ నిర్వహించి, ఆరోగ్య కరమైన జీవన విధానాన్ని అలవరుచుకోవాలని సిపి గారు సూచించారు.

అలాగే, డీ-అడిక్షన్ సెంటర్ సేవలను మరింత మెరుగుపరచాలని, బాధితులకు సమగ్ర సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంజిఎం సూపర్డెంట్ హరిచంద్ర రెడ్డి, హనుమకొండ డిఎం అండ్ హెచ్ అప్పయ్య, నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యా రాణి, సైకియాట్రిస్ట్ డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ అశ్విన్, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూలే జయంతి వేడుకలు

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:** జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకల సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో పద్మావతి కాలనీలోని గ్రీన్ బెల్ట్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి శనివారం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, మేయర్ గుమ్మాల మమత తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. మహాత్మా జ్యోతిబా పూలే సమసమాజ నిర్మాణానికి కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త అని, ఆధునిక



యుగంలో కుల నిర్మూలన ఉద్యమానికి బీజం నాటిన సామాజిక విప్లవ యోధుడని, ఆయన చూపిన దారిలో మనమందరం నడవాలని, ఆయన ఆశయాలను సాధించేందుకు కృషి చేయాలని అన్నారు.

మేయర్ జి మమత మాట్లాడుతూ జ్యోతిబా పూలే సమాజంలో ఉన్న అసమానతలను రూపుమాపేందుకు, లింగవివక్షను నిర్మూలించి మహిళల చదువుకు బీజం వేసిన గొప్ప సామాజిక వేత్త అని కొనియాడారు. ఆయన చూపిన దారిలో మనమందరం నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్ని సంస్కరణలు తెచ్చినా నేటికి సమాజంలో అక్కడక్కడ కుల వివక్ష, లింగ వివక్ష కనిపిస్తుందని, వాటిని నిర్మూలించడానికి మనమందరం కలిసి పనిచేయాలని, జ్యోతిబా పూలే కలలుగన్న సమసమాజ నిర్మాణానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మూడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ రెడ్డి, బి.సి కుల సంఘాల నాయకులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



## మొక్కజొన్న కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన మార్కెట్ యార్డ్ చైర్మన్ & మునిసిపల్ చైర్పర్సన్

గద్వాల, అక్షిత న్యూస్: గద్వాల జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డ్ నందు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్ కుర్వ నల్ల హనుమంతు మునిసిపల్ చైర్పర్సన్ తుమ్మల జయలక్ష్మి నర్సింహులు యాదవ పిఏసిఎస్ చైర్మన్ సుభాన్ మొక్కజొన్న కొనుగోలు కేంద్రంను ప్రారంభించి తూకం వేసారు

ప్రజాప్రతినిధులు కొనుగోలు కేంద్రంను ఏర్పాటు చేసి 2400రు క్వింటల్ కు మద్దతూ ధరకు యాసంగి సీజన్ 2025-2026కు సంబందించి గద్వాల, మల్దకల్, ధరూర్, గట్టు, కేటీ దొడ్డి మండలాలకు సంబంధించి మొక్కజొన్న కొనుగోలు కేంద్రంను ప్రారంభించారు

ఈ కార్యక్రమంలో రైతులు.. వైస్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మునిసిపల్ వైస్ చైర్మన్ శంకర్, మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, రమేష్ నాయుడు, కౌన్సిలర్లు చంద్రశేఖర్, ఎరుకల గోవింద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రజక అంజి, రామకృష్ణ, సోమన్న, సీనియర్ నాయకులు మహేశ్వర్ రెడ్డి,బంగి సుదర్శన్, ఇలియాజ్,వెంకటేశ్వర్ రెడ్డి, మురళి, రిజ్వాన్, మోసిన్, నరహరి శ్రీనివాసులు, గంట రమేష్, ధర్మ నాయుడు, నాయకులు, కార్యకర్తలు, మార్కెట్ యార్డ్ అధికారి పుష్పమ్మ, సిబ్బంది పాల్గొన్నారు

## అంబేద్కర్ జయంతి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

కరీంనగర్, అక్షిత బ్యూరో: కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ఈనెల 14న నిర్వహించే అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్ ను కలెక్టర్ చిత్ర మిశ్రా.. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, నగర మేయర్ శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి, అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి, వివిధ సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో



అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభాధ్యక్షులు ఎలుక ఆంజనేయులు ,కార్యనిర్వాహక అధ్యక్షులు సుద్దాల లక్ష్మణ్, కాడే శంకర్, దామెర సత్యం, బోలుమల్ల సదానందం, ఈసరి రవికిరణ్, గంటల రేణుక, కొండ్రా స్వరూప, గోసికి అజయ్, గజ్జల ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూలే జయంతి

### సమానత్వం కోసం కృషి చేయాలి

రామన్నపేట, అక్షిత ప్రతినిధి: సామాజిక విప్లవకారుడు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతిని రామన్నపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సుభాష్ సెంటర్ వద్ద పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జయంతి ఉత్సవ కమిటీ కో-కన్వీనర్ నాగటి ఉపేందర్,



గౌరవ సలహాదారు నకిరేకంటి మొగులయ్య మాట్లాడుతూ అణగారిన వర్గాలకు అక్షరజ్ఞానం అందించి సామాజిక సమానత్వం కోసం పోరాడిన మహనీయుడు పూలే అని కొనియాడారు. 199 ఏళ్ళు పూర్తి చేసుకుని 200వ జయంతి ఉత్సవాల్లోకి అడుగుపెడుతున్న ఈ సందర్భంగా ఆయన ఆశయాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర నరేష్, కమిటీ సభ్యులు గాదె నరేందర్, నోముల చిరంజీవి, నాగటి యాదయ్య, గన్నబోయిన విజయభాస్కర్, యాదాసు యాదయ్య, బాదే అశోక్, నకిరేకంటి నరేష్, నరసింహ, కర్నే వినయ్, నోముల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్య లేనివాడు వివేకాన్ని కోల్పోతాడు

**వివేకం లేనివాడు పురోగతిని కోల్పోతాడు**

**అని చాటి చెప్పిన బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి**

**సామాజిక తత్వవేత్త, నవయుగ వైతాళికుడు**

**అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డాక్టర్ సతీష్ యాదవ్**




వనపర్తి, అక్షిత ప్రతినిధి: విద్య లేనివాడు వివేకాన్ని కోల్పోతాడు, వివేకం లేనివాడు పురోగతిని కోల్పోతాడని చాటి చెప్పిన బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, సామాజిక తత్వవేత్త, నవయుగ వైతాళికుడు జ్యోతిరావు పూలే అని అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డాక్టర్ సతీష్ యాదవ్ అయన సేవలను కొనియాడారు. శనివారం 200 సంవత్సరాల క్రితం చదువుతోనే సమాజం మారుతుందని చాటి చెప్పిన సమతా మూర్తి జ్యోతిరావు పూలే 200వ జయంతి సందర్భంగా హైదరాబాదులోని మీడియా సెంటర్లో రాష్ట్ర బీసీ సంఘాలు కలిసి ఘనంగా నివాళ్లు అర్పించారు. బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు సంఘం సూర్యరావు అధ్యక్షతన మాజీ డిజిపి పూర్ణచంద్రరావు ముఖ్య అతిథిగా అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డాక్టర్ సతీష్ యాదవ్ విశిష్ట అతిథిగా హాజరై మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు ఒక్కటై మహాత్మ జ్యోతిరావు అడుగుజాడల్లో నడవాలని, ఆయన సూచించిన సమ సమాజాభివృద్ధికి పాటుపడాలని రాబోవు కాలంలో బలహీన వర్గాలు పాలన పగ్గాలు చేతబట్టాలని దాని కోసమే బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర బీసీ పెద్దలంతా పాల్గొన్న ఈ జయంతి వేడుకల్లో రాష్ట్ర నాయకులు విజయకుమార్, సూర్యనారాయణ, విజయ్ కుమార్ చంద్రశేఖర్, శివరాజు, తరుణ్, డి బాబురావు, డాక్టర్ కవిత యాదవ్, తదితరులు పాల్గొని పెద్ద ఎత్తున ఘన నివాళి అర్పించారు.

# సిపిఎం పార్టీ అద్వర్యంలో జ్యోతిబాపూలే 199వ జయంతి

కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి: కల్వకుర్తిలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే 199వ వర్దంతి ఘనంగా నిర్వహించారు.

ముందుగా జ్యోతిబాపూలే చిత్రపటానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆంజనేయులు ఎంప్లాయిస్ వాయిస్ పత్రిక




ఎడిటర్ కె. వెంకటేశ్వర్లు పూలమాలవేసి నివాళులర్పించారు.

అనంతరం సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఏపీ. మల్లయ్య మాట్లాడుతూ అధిపత్య వర్గాల దురాగతాలను నిరోధించటానికి శ్రామిక వర్గ ప్రజలలో చైతన్యం తీసుకురావడానికి పూలే 1873 సెప్టెంబర్ 24న సత్యశోధక్ సమాజ్ సంస్థను స్థాపించారని నిమ్న వర్గాల ప్రజలను కుల దోపిడీ నుంచి విముక్తి చేయడంతో పాటు రైతులు కూలీలను హక్కుల కోసం సంఘటిత పరిచేందుకు ఈ సంస్థ ద్వారా పూలే విశేషంగా కృషి చేశాడని అన్నారు. విద్యా జ్ఞానాలను అందుకోవడం ద్వారానే సూద్ర, అతిశూద్రులు తమ హక్కులను నిలబెట్టుకోగలరని గుర్తించి వారిలో విద్య వ్యాప్తి కోసం ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేశారని దళిత వర్గాల స్త్రీలకు సైతం విద్య అందాలనే ఉద్దేశంతో వారికోసం ప్రత్యేక పాఠశాలలు నెలకొల్పి దళిత స్త్రీలకు చదువు నేర్పడానికి అగ్రవర్ణాల స్త్రీలు ముందుకు రాని పరిస్థితిలో తన భార్య సావిత్రిబాయ్ కి తాను చదువు నేర్పి ఉపాధ్యాయునిగా తీర్చిదిద్ది ఆమె చేత దళిత స్త్రీలకు చదువు చెప్పించాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బాలోత్సవాల కమిటీ జిల్లా కన్వీనర్ చెన్నయ్య భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.శ్రీనివాసులు ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు వెంకటేష్ జిల్లా గౌరవ అధ్యక్షులు జగన్ సిఐటియు నాయకులు రాజు గౌడ్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

**ముఖ్య అతిథులుగా అడిషనల్ కలెక్టర్ శ్రీ శ్యాంప్రసాద్ లాల్**

నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి: నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ లో.జిల్లా బీసీ సంక్షేమ శాఖ సహాధికారి శ్రీరామ్ నాయక్ ఆధ్వర్యంలో మహత్మ జ్యోతిబాపూలే 199 జయంతి ఉత్సవం ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అడిషనల్ కలెక్టర్ శ్రీ శ్యాంప్రసాద్ లాల్, అతిథులుగా జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పిడికిల శ్రీనివాసులు, తెలంగాణ రాష్ట్ర మేదర మహేంద్ర సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి ప్యారసాని రమాకాంత్, వివిధ కుల సంఘాల , రాజకీయ నాయకులు పాల్గొన్నారు.వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబాపూలే భారతదేశంలో బడుగు బలహీన వర్గాల కోసం చక్కని మార్గదర్శనం చేసిన మహా నాయకుడని వీరి ఆశయాలను మనమందరము ఆచరించాలని పిలుపునిచారు, పిడికిల్ల శ్రీనివాసులు మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో పూలే విగ్రహము మరియు బీసీ సంక్షేమ భవనాన్ని నిర్మించాలని కోరారు, రమాకాంత్ మాట్లాడుతూ బీసీలందరూ తమ యొక్క కులాల అభివృద్ధిని కోరుతూ బీసీల ఐక్యతకు పాటుపడాలని, రాజ్యాధికారం




చేపట్టే దిశలో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు.

జిల్లా బీసీ సంక్షేమ సంఘం సిబ్బంది లక్ష్మీనారాయణ, సురేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతి వేడుకలు

**అక్షిత ప్రతినిధి/ అదిలాబాద్ :**
చదువుతోనే సమాజంలో మార్పు సాధ్యం అని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారం. శనివారం జడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించిన మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతి కార్యక్రమానికి ఆదిలాబాదు పార్లమెంటు సభ్యులు గోడం నగేష్, స్థానిక ఎమ్మెల్యే పాయల శంకర్, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూషలతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ముందుగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు, విద్యార్థులు ప్రదర్శించిన ఆటపాటలు ఆహ్వానితులను అలరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సమాజంలోని అసమానతలను గుర్తించి, వాటి నిర్మూలనకు కృషి చేసిన గొప్ప సంస్కర్త జ్యోతిబా పూలే అని కొనియాడారు. విద్య ద్వారానే అంటరానితనం, స్త్రీ పురుష అసమానతలు తొలగిపోతాయని నమ్మిన ఆయన, తన భార్య సావిత్రిబాయి పూలేను విద్యావంతురాలిని చేసి దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలిని చేశారని గుర్తు చేశారు. వారి కృషి ఫలితంగానే నేడు భారత రాజ్యాంగంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు విద్య మరియు రిజర్వేషన్ల రూపంలో అనేక ఫలాలు అందుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు సెల్ ఫోన్లు, మత్తు పదార్థాల వంటి అనవసరమైన ఆకర్షణలకు లోనుకాకుండా తమ లక్ష్యాల సాధనపై దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను వినియోగించు కోవాలని కోరుతూ, జైనద్ లో సుమారు 20 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన జ్యోతిబా పూలే పాఠశాల భవనాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారని, విద్యార్థులకు డైట్ చార్జీలు, కాస్మెటిక్ చార్జీలను సైతం పెంచడం జరిగిందని వివరించారు. మహనీయుల జీవిత చరిత్రలను స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

ఆదిలాబాదు పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ, సుమారు రెండు వందల ఏళ్ల క్రితం, దేశానికి స్వాతంత్ర్యం రాకముందే సామాజిక అస్పృశ్యతను ఎదురించి, పేద వర్గాల అభ్యున్నతికి పూలే చేసిన కృషిని కొనియాడారు. విద్య అనేది కేవలం కొందరికే పరిమితమైన ఆ రోజుల్లో, ప్రతి ఒక్కరికీ విజ్ఞానం అందాలని, సమాజ వికాసం జరగాలని నమ్మిన గొప్ప ఆదర్శమూర్తి పూలే అని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వాలు అనేక సౌకర్యాలు కల్పిస్తున్నాయని, ఈ అవకాశాలను అందరూ అందిపుచ్చుకోవాలన్నారు. విద్య పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని, పేద వర్గాలకు విద్యను అందించడంలో మన వంతు కృషి ఉండాలని గుర్తు చేశారు.

స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహనీయుల జీవిత చరిత్రను చదవడం లేదా త్యాగాలను స్మరించుకోవడం మాత్రమే సరిపోదని, వారి ఆలోచనా విధానాన్ని ఎప్పుడైతే మనం ఆచరణలో పెడతామో



అప్పుడే సార్థకత లభిస్తుందని అభిప్రాయపడ్డారు. గతంలో సమాజంలో ఉన్న మూఢనమ్మకాలు, ముఖ్యంగా మహిళల పట్ల ఉన్న వివక్షను ప్రస్తావిస్తూ, ఒకప్పుడు వితంతువుల పరిస్థితి అత్యంత దారుణంగా ఉండేదని, శుభకార్యాలకు కూడా వారిని రానివ్వని దుస్థితి ఉండేదని గుర్తు చేశారు. అయితే ప్రస్తుత ప్రభుత్వాలు మహిళల అభ్యున్నతికి అనేక అవకాశాలు కల్పిస్తున్నాయని తెలిపారు. బీసీ సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు జిల్లాలో త్వరలోనే 'బీసీ ఇంటిగ్రేటెడ్ కమ్యూనిటీ హాల్స్' నిర్మాణాన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. భవన నిర్మాణాలు లేని సంఘాలకు ఐదు లక్షల రూపాయల చొప్పున మంజూరు చేస్తూ, స్థల కేటాయింపు ప్రక్రియ వేగవంతం చేసేలా చూస్తానని తెలిపారు.

ఈ సందర్భంగా సుకుమార్ పెటుకులే పూలే జీవిత చరిత్ర పై రచించి రూపొందించిన ఆడియోసిడిని కలెక్టర్, ఎంపి, ఎమ్మెల్యే ఆవిష్కరించి, వివిధ పాఠశాలల విద్యార్థులకు పూలే జీవిత చరిత్ర పై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విజేతలకు మెమెంటో, ప్రశంస పత్రాలను కలెక్టర్, ఎమ్మెల్యే అందజేశారు.

అంతకుముందు స్థానిక బిసి సంక్షేమ శాఖ కార్యాలయ ఆవరణలో, భుక్తాపూర్ లోని పూలే కూడలిలో, దస్నాపూర్ లోని బిసి స్టడీ సర్కిల్ ఆవరణలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా చిత్రపటాలకు, విగ్రహాలకు కలెక్టర్, మున్సిపల్ చైర్ పర్సన్, అధికారులు, కుల సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమాలలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, బిసి సంక్షేమ అధికారి సోనియా, ఎస్సీ సంక్షేమ అధికారి సునీత కుమారి, ఈడి మనోహర్, కౌన్సిలర్లు శ్రీనివాస్, స్వాతి, కుల సంఘాల నాయకులు దత్తు, సుకుమార్ పెట్కులే, మల్లేష్, గణేష్, ఇతర అధికారులు, సిబ్బంది, ప్రజలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## కారుణ్య నియామకాల కింద జిల్లాలో 16 మందికి ఉద్యోగాల భర్తీ

**అక్షిత ప్రతినిధి/ అదిలాబాద్:** జిల్లాలో కారుణ్య నియామకాల కింద వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు ఎంపికైన 16 మంది అభ్యర్థులకు ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ రాజర్షిషా శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నియామక ఉత్తర్వులను అందజేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విధి నిర్వహణలో ఉండి మరణించిన ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలను ఆదుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నియా మకాలు చేపట్టిందని తెలిపారు. విధుల్లో చేరిన వారు అంకిత భావంతో పనిచేస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు. అభ్యర్థులను 10 రెవెన్యూ , 2 సేల్స్ టాక్స్ , 1 వెల్ఫేర్ , 1 వైద్య శాఖ, 1 అకౌంట్స్, 1 ఇరిగేషన్ శాఖలకు కేటాయించగా, మొత్తం 15 జూనియర్ అసిస్టెంట్, ఒక ఆఫీస్ సబార్డి నేట్ పోస్టులకు నియామక పత్రాలు అందజేయడం జరిగిందన్నారు.



ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో వర్ణ, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, అధికారులు, అభ్యర్థులు పాల్గొన్నారు.

## జైనూర్‌లో మైనార్టీ గురుకుల అడ్మిషన్ మేళా విజయవంతం - విశేష స్పందన

**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:** జైనూర్ మైనార్టీ బాలికల గురుకులంలో అడ్మిషన్ల ప్రక్రియలో భాగంగా మండల కేంద్రంలోని జామా మస్జీద్ వద్ద ప్రత్యేక అడ్మిషన్ మేళా శనివారం ఘనంగా నిర్వహించారు. మైనారిటీ గురుకుల ప్రిన్సిపాల్ సూఫీయా నాజ్ తెలిపారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సూఫీయా నాజ్ మాట్లాడుతూ, మైనార్టీ



విద్యార్థులు గురుకుల విద్యను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. గురుకులంలో అందిస్తున్న సౌకర్యాల గురించి వివరిస్తూ, విద్యార్థులకు పూర్తిగా ఉచిత విద్యతో పాటు వసతి, పోషకాహారం, యూనిఫార్మ్‌లు, పాఠ్యపుస్తకాలు అందజేస్తున్నామని తెలిపారు. అదనంగా డిజిటల్ క్లాసులు, ఆధునిక సైన్స్ ల్యాబ్‌లు, క్రీడా సదుపాయాలు, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు పోటీ పరీక్షలకు ప్రత్యేక కోచింగ్ కూడా అందిస్తున్నట్లు చెప్పారు.

అడ్మిషన్‌కు సంబంధించిన అర్హతలు, దరఖాస్తు విధానం, ఎంపిక ప్రక్రియపై విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ మేళాకు పెద్ద సంఖ్యలో విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకోవడంతో పాటు గురుకుల విద్యపై ఆసక్తి వ్యక్తం చేశారు.

### తల్లిదండ్రులు, విద్యార్థుల స్పందన:

గురుకులంలో అందిస్తున్న ఉచిత మరియు నాణ్యమైన విద్య, వసతి సదుపాయాలపై తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేశారు. తమ పిల్లల భవిష్యత్తుకు ఇది మంచి అవకాశం అని పేర్కొన్నారు. విద్యార్థులు కూడా గురుకులంలో చేరేందుకు ఆసక్తి చూపుతూ, అందిస్తున్న సౌకర్యాలు, కోచింగ్ తమ అభివృద్ధికి ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు.

## నందికొండలో ఘనంగా మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

### మహారాజుల సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులు

**నాగార్జునసాగర్ -అక్షిత ప్రతినిధి:**
నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ మెయిన్ బజార్ ప్రొఫెసర్ జయశంకర్ భవన్ వద్ద మహారాజుల సేవా సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహారాజుల సేవా సంఘం సభ్యులు మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం పోరాడిన మహోన్నత వ్యక్తి జ్యోతి రావు పూలే అని, ఆయన విద్య, సమానత్వం, మహిళా సాధికారత కోసం చేసిన సేవలు ఈ దేశ చరిత్రలోనే చిరస్థాయిగా నిలిచిపోతాయని, ప్రతి ఒక్కరికి విద్య సమాజంలో ప్రతి వ్యక్తికి సమాన హక్కులు ఉండాలని ఆయన ఆశయాలు ప్రజలందరికీ మార్గదర్శకమని ఇప్పటికీ ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజంలో ఉన్న అసమానతలను తొలగించేందుకు మనం అందరం కృషి చేయాలి అని పేర్కొన్నారు.

అనంతరం స్థానిక మంజరి డయాగ్నస్టిక్ సెంటర్ వద్ద మహారాజుల సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహారాజుల సేవా సంఘం సభ్యులు జి బద్రి, వీరబాబు, పుల్లారావు, గోరంట్ల శివరాం ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ





నాయకులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, స్థానిక యువకులు, తదితరులు పాల్గొన్నారు.